# వేసవి రద్దీకి 70 ప్రత్యేక రైళ్లు

సికింద్రాబాద్ - న్యూస్‌టుడే

వేసవి సెలవుల్లో ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వివిధ ప్రాంతాల మధ్య 70 ప్రత్యేక రైళ్లను నడపాలని నిర్ణయించినట్లు దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్వో కె.సాంబశివరావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.

**సికింద్రాబాద్-విశాఖల మధ్య 10 సర్వీసులు**

నంబరు 07104 ప్రత్యేక రైళ్లు సికింద్రాబాద్ నుంచి జూన్ 2, 9, 16, 23, 30 తేదీల్లో రాత్రి 9 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 8.50 గంటలకు విశాఖ చేరుతాయి. విశాఖ నుంచి నంబరు 07013 ప్రత్యేక రైళ్లు జూన్ 3, 10, 17, 24, జులై 1 తేదీల్లో రాత్రి 7.05 గంటలకు బయలుదేరి మరునాడు ఉదయం 8.25 గంటలకు సికింద్రాబాద్ చేరుతాయి. ఇవి కాజీపేట, వరంగల్, ఖమ్మం, మధిర, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, సామర్లకోట, అన్నవరం, తుని, అనకాపల్లి, దువ్వాడ స్టేషన్లలో మాత్రమే నిలుస్తాయి.

**సికింద్రాబాద్-మచిలీపట్నం...**

నంబరు 07050 ప్రత్యేక రైళ్లు సికింద్రాబాద్ నుంచి జూన్ 2, 9, 16, 23, 30 తేదీల్లో ఉదయం 6.30 గంటలకు బయలుదేరి మధ్యాహ్నం 2.35 గంటలకు మచిలీపట్నం చేరుతాయి. నంబరు 07049 ప్రత్యేక రైళ్లు అవే రోజుల్లో రాత్రి మచిలీపట్నంలో 9.30 గంటలకు బయలుదేరి మరునాడు ఉదయం 5.55 గంటలకు సికింద్రాబాద్ చేరుతాయి. చిలకలపూడి, పెడన, కౌతారం, గుడ్లవల్లేరు, గుడివాడ, విజయవాడ, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, కాజీపేట్ స్టేషన్లలో మాత్రమే ఇవి నిలుస్తాయి.

**సికింద్రాబాద్-నాగర్‌సోల్...**

నంబరు 07119 ప్రతేక రైళ్లు సికింద్రాబాద్ నుంచి జూన్ 2, 9, 16, 23, 30 తేదీల్లో రాత్రి 8.35 గంటలకు బయలుదేరి మరునాడు ఉదయం 9 గంటలకు నాగర్‌సోల్ చేరుతాయి. నంబరు 07120 ప్రత్యేక రైళ్లు నగర్‌సోల్ నుంచి జూన్ 3, 10, 17, 24, జులై 1 తేదీల్లో ఉదయం 10.30 గంటలకు బయలుదేరి రాత్రి 11.30 గంటలకు సికింద్రాబాద్ చేరుతాయి. ఇవి మల్కాజిగిరి, కామారెడ్డి, నిజామాబాద్, ముత్కేడ్, నాందేడ్, పూర్ణా, పర్బని, జాల్నా, ఔరంగాబాద్ స్టేషన్లలో మాత్రమే నిలుస్తాయి.

**హైదరాబాద్-రేణిగుంట...**

నంబరు 07429 ప్రత్యేక రైళ్లు నాంపల్లి నుంచి జూన్ 6, 13, 20, 27 తేదీల్లో ఉదయం 7 గంటలకు బయలుదేరి రాత్రి 8.30 గంటలకు రేణిగుంట చేరుతాయి. నంబరు 07430 ప్రత్యేక రైళ్లు రేణిగుంట నుంచి జూన్ 6, 13, 20, 27 తేదీల్లో రాత్రి 10 గంటలకు బయలుదేరి మరునాడు మధ్యాహ్నం 12 గంటలకు నాంపల్లి చేరుతాయి. లింగంపల్లి, శంకర్‌పల్లి, వికారాబాద్, తాండూరు, సేడం, మల్కేడ్, యాద్గిర్, రాయచూర్, మంత్రాలయం, ఆదోని, గుంతకల్లు, గుత్తి, తాడిపత్రి, కొండాపూర్, ఎర్రగుంట్ల, కడప, రాజంపేట్ స్టేషన్లలో మాత్రమే ఇవి నిలుస్తాయి.



**హైదరాబాద్-కోట...**

నంబరు 07003 ప్రత్యేక రైళ్లు జూన్ 4, 11, 18, 25 తేదీల్లో ఉదయం 10.15 గంటలకు నాంపల్లి నుంచి బయలుదేరి మరునాడు మధ్యాహ్నం 1.30 గంటలకు కోట చేరుతాయి. నంబరు 07004 ప్రత్యేక రైళ్లు కోట నుంచి జూన్ 5, 12, 19, 26 తేదీల్లో సాయంత్రం 5.10 గంటలకు బయలుదేరి మరునాడు సాయంత్రం 6.45 గంటలకు నాంపల్లి చేరుతాయి. రాష్ట్రంలో ఈ ప్రత్యేక రైళ్లకు సికింద్రాబాద్, జనగాం, కాజీపేట్, జమ్మికుంట, రామగుండం, సిర్పూర్‌కాగజ్‌నగర్‌లలో మాత్రమే హాల్టు సదుపాయాన్ని కల్పించారు.

**విజయవాడ-లింగంపల్లి...**

నంబరు 07207 ప్రత్యేక రైళ్లు విజయవాడ నుంచి జూన్ 6, 13, 20, 27 తేదీల్లో రాత్రి 10 గంటలకు బయలుదేరి మరునాడు ఉదయం 5.30 గంటలకు లింగంపల్లి చేరుతాయి. నంబరు 07208 ప్రత్యేక రైళ్లు లింగంపల్లి నుంచి జూన్ 7, 14, 21, 28 తేదీల్లో రాత్రి 10 గంటలకు బయలుదేరి మరునాడు ఉదయం 5.30 గంటలకు విజయవాడ చేరుతాయి. ఇవి ఖమ్మం, వరంగల్, కాజీపేట్, సికింద్రాబాద్ స్టేషన్లలో మాత్రమే నిలుస్తాయి.

**గుంటూరు-తిరుపతి...**

నంబరు 07230 ప్రత్యేక రైళ్లు తిరుపతి నుంచి జూన్ 7, 14, 21, 28 తేదీల్లో ఉదయం 9 గంటలకు బయలుదేరి సాయంత్రం 6 గంటలకు గుంటూరు చేరుతాయి. నంబరు 07229 ప్రత్యేక రైళ్లు గుంటూరు నుంచి అవే రోజుల్లో రాత్రి 9.30 గంటలకు బయలుదేరి మరునాడు ఉదయం 5.50 గంటలకు తిరుపతి చేరుతాయి. ఇవి రేణిగుంట, శ్రీకాళహస్తి, వెంకటగిరి, గూడూరు, నెల్లూరు, కావలి, ఒంగోలు, చీరాల, బాపట్ల, తెనాలి స్టేషన్లలో మాత్రమే నిలుస్తాయి.

**ఔరంగాబాద్-తిరుపతి...**

నంబరు 07405 ప్రత్యేక రైళ్లు ఔరంగాబాద్ నుంచి జూన్ 7, 14, 21, 28 తేదీల్లో సాయంత్రం 6.40 గంటలకు బయలుదేరి మరునాడు సాయంత్రం 7 గంటలకు తిరుపతి చేరుతాయి. తిరుపతి నుంచి నంబరు 07406 ప్రత్యేక రైళ్లు జూన్ 8, 15, 22, 29 తేదీలో రాత్రి 9.15 గంటలకు బయలుదేరి మరునాడు రాత్రి 8,30 గంటలకు ఔరంగాబాద్ చేరుతాయి. రేణిగుంట, శ్రీకాళహస్తి, వెంకటగిరి, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, చీరాల, తెనాలి, విజయవాడ, ఖమ్మం, వరంగల్, కాజీపేట్, సికింద్రాబాద్, కామారెడ్డి, నిజామాబాద్, బాసర, ముత్కేడ్, నాందేడ్, పూర్ణా, పర్బనీ, జాల్నాల్లో ఇవి నిలుస్తాయి.